## రోళ్ల మండలం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



మడకశిర, అక్టోబర్ 26 (అనంత ప్రభ)
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జగన్మోహన్ రెడ్డి గారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఈరోజు రొల్ల మండలం దొడ్డేరి పంచాయతీ పిలిగుండ్ల గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లిమడకశిర నియోజకవర్గం సమన్వయకర్త %బూ% ఈరలక్కప్ప గారి ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సర్పంచ్ నాగేంద్ర, పంచాయతీ అధ్యక్షులు శ్రీరామ్, పంచాయతీ ఇంచార్జ్ ఎర్రగుంటప్ప, శీనప్ప, రాష్ట్ర నాయకులు నియోజకవర్గ నాయకులు మండల నాయకులు నూతనంగా ఎన్నుకోబడిన పంచాయతీ అధ్యక్షులు పంచాయతీ కమిటీ మెంబర్లు మహిళలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నేడు మడకశిర పట్టణ బ్యాగర్లపల్లిగ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబా జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం

మడకశిర, అక్టోబర్ 26 (అనంత ప్రభ)
ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గం బేగార్లపల్లి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బాబా జగ్జీవన్ రామ్, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి 15 మంది శాసనసభ్యులు మరియు పార్లమెంట్ వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, రాష్ట్ర డైరెక్టర్లు,సభ్యులు దళిత నాయకులు,వారి పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమానికి మడకశిర నియోజకవర్గం అన్ని మండలాలోని ప్రజలు .యువతీ యువకులు , అన్ని పార్టీల నాయకులు ప్రజ ప్రతినిధులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు, జనసేన పార్టీ బిజెపి టిడిపి నాయకులు పాల్గొని,విజయవంతం చేయాలని కోరుతున్నాను

## ఎన్‌పీఏ తగ్గింపుపై దృష్టి సారించాలి

అనంతపురం, అక్టోబర్ 26 (అనంత ప్రభ)
అనంతపురం అగ్రికల్చర్: సహకార బ్యాంకులు ఆర్థిక పురోగతి సాధించాలంటే నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ) తగ్గించుకోవడంపై దృష్టి సారించాలని రాష్ట్ర సహకార బ్యాంకు (ఆప్కాబ్) మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) శ్రీనాథ్‌రెడ్డి ఆదేశించారు. వైఎస్సార్ కడప, అనంతపురం జిల్లా సహకార ఉద్యోగులకు స్థానిక ఆర్డీటీ ఆడిటోరియంలో నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ శనివారం ముగిసింది. ఈ సందర్భగా హాజరైన ఎండీ మాట్లాడుతూ గడువు మీరిన మొండిబకాయిలు వసూళ్లు బాగా పెరగాలన్నారు. పరిస్థితులకు అనుగుణంగా బంగారు నగల తాకట్టు రుణాలు బాగా పెంచాలన్నారు. పరపతితో పాటు పరపతేతర వ్యాపార ప్రణాళికలతో బ్యాంకులను ఆర్థికంగా లాభాలబాట పట్టించడానికి పాలకవర్గం, అధికార సిబ్బంది కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ ముంతిమడుగు కేశవరెడ్డి, సీఈఓ కె.సురేఖారాణి, డీజీఎంలు రామ్‌ప్రసాద్, విజయచంద్రారెడ్డి, సుఖదేవబాబు, లక్నో నుంచి వచ్చిన ట్రైనర్ శిఖా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.

‘ లా ’కోర్సులకు పెరుగుతున్న డిమాండ్

అనంతపురం : న్యాయశాస్త్ర కోర్సులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. న్యాయవాది వృత్తిపట్ల యువతకు పెరుగుతున్న ఆదరణే ఇందుకు నిదర్శనం. న్యాయవాద కోర్సులకు సంబంధించి ఎల్ఎల్బీ, ఎల్ఎల్ఎం కోర్సుల్లో సీట్ల కేటాయింపు పూర్తయింది. శనివారం జాబితా విడుదలైంది. ఎస్కేయూ క్యాంపస్‌లోని న్యాయశాస్త్ర విభాగంలో ఎల్ఎల్బీ (మూడు సంవత్సరాలు) 66 సీట్లకు గాను అన్ని సీట్లూ భర్తీ అయ్యాయి. ఎస్కేయూ అనుబంధ విజయనగర లా కళాశాలలోనూ కన్వీనర్ కోటాలోని 80 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. 80 శాతం సీట్లు పూర్తిగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులకే దక్కాయి. మేనే-జ్‌మెంట్ కోటా సీట్లు 20 శాతం స్థానికులకు, స్థానికేతరులతోనూ భర్తీ చేసుకోవచ్చు. లీగల్ ప్రొఫెషనల్‌కు మంచి డిమాండ్ ఉంది. సీట్లు పొందిన విద్యార్థులు సోమవారం ఆయా కళాశాలల్లో రిపోర్ట్ చేసుకోవాల్సి ఉంది.

## ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి పనులపై మంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్ష

ధర్మవరం, అక్టోబర్ 26 (అనంత ప్రభ)
ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో శనివారం రాత్రి రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై విస్తృత సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ఽ ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి పట్ల మన బాధ్యత అత్యంత కీలకమైనది. ప్రతి గ్రామం, ప్రతి వార్డు ప్రజలకు అభివృద్ధి ఫలాలు చేరేలా అధికారులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి" అని ఆదేశించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఉద్దేశించి ప్రతి పంచాయతీ స్థాయిలో జరుగుతున్న రోడ్డు, డ్రైనేజీ, నీటి సరఫరా, హౌసింగ్ మరియు విద్యా సంబంధిత పనులపై తక్షణ రిపోర్టులు సమర్పించాలని, ఆలస్యానికి చోటు ఇవ్వవద్దని కఠినంగా సూచించారు. ప్రజల సమస్యలను వినడమే కాదు, వాటికి సమాధానం చూపించడం మన విధి. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి. ధర్మవరం అభివృద్ధి క్రమంలో ప్రభుత్వం కేటాయించిన నిధులను పారదర్శకంగా వినియోగించాలి. ప్రతి పనికి నాణ్యత ప్రధాన ప్రమాణంగా ఉండాలి అని స్పష్టం చేశారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ సమావేశం ముగింపులో ధర్మవరం అభివృద్ధి అంటే నాకో వ్యక్తిగత లక్ష్యం కాదుబీ ఇది మనందరి బాధ్యత. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే నా ధ్యేయం. ఈ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అభివృద్ధికి ఆదర్శంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో మహేష్, ధర్మవరం తహసీల్దార్ సురేష్, ముదిగుబ్బ తాసిల్దార్ నారాయణస్వామి, బత్తలపల్లి తహసిల్దార్ స్వర్ణలత, తాడిమర్రి తాసిల్దార్ భాస్కర్ రెడ్డి, ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

## పీఏబీఆర్ డ్యామ్ నుండి దిగువునకు నీటి విడుదల అధికారులు

కూడేరు, అక్టోబర్ 26 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని కొర్రకోడు పెన్నాహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి ఆదివారం రోజున దిగువకు నీటిని విడుదల చేశ-ారు. పీఏబీఆర్ డ్యామ్ రిజర్వాయర్ లెవెల్ 443 మీటర్ల కౌంటర్ పూర్తి నీటి సామర్థ్యం 11.100 టీఎంసీలు,
లింక్ ఛానల్ ద్వారా 150 క్యూసెక్కులు, హంద్రీనీవా ద్వారా 400 క్యూసెక్కులు మొత్తం కలిపి 550 క్యూసెక్కులు చేరుతుండగా, కుడి కాల ద్వారా 35 క్యూసెక్కులు, విద్యుత్ కు 105 క్యూసెక్కులు, త్రాగునీరుకు 55 క్యూసెక్కులు, వృధా నీరు 25 క్యూసెక్కు మొత్తం కలిపి 420 క్యూసెక్కులు దిగివకు వెళ్తుండగా ఆరు గేట్ల ద్వారా 1000 క్యూసెక్కులు దిగునకు వదిలినట్లు పీఏపీఆర్ డ్యామ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ ఇంజనీర్ పి .సుధాకర్ రావు, డిప్యూటీ సూపర్డెంట్ ఇంజనీర్ బి. పెంచలయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ ముత్యాలప్ప, గంగమ్మ, లక్ష్మీదేవి, రేణుక , తదితరులు పాల్గొన్నారు

## చాముండేశ్వరి బ్యూటీ పార్లర్

అనంత, అక్టోబర్ 26(అనంత ప్రభ)
అనంతపురం జిల్లా కేంద్రంలోని కళ్యాణదుర్గం బైపాస్ లో నందు ఉన్న చాముండేశ్వరి బ్యూటీ పార్లర్ నందు మహిళలకు ప్రత్యేక సౌందర్యంతో పాటు, మహిళల మరియు మహిళా యూత్ కు ప్రత్యేక వైద్య నిపుణులచే శిక్షణ గుర్తింపు పొందిన బ్యూటీ పార్లర్ ఉత్పత్తులతో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా అందరికీ అందుబాటులో ఉండే విధంగా శ్యామ్ బ్యూటీ పార్లర్ నందు ఫేస్ బ్లీచ్, హెయిర్ కట్స్, ఫెసియల్, వెక్సింగ్, త్రెడ్డింగ్, మేకప్, స్కిన్ కేర్, హయ్ బ్రోస్, స్పెషల్ హైడ్రా ఫేషియల్, పెడిక్యూర్,మేని క్యూ, వ్యాక్సిన్, ఫేస్ వెడ్డింగ్, మెహందీ, ప్రొఫెషన్ మేకప్, హెయిర్ కలర్, హెడ్ మసాజ్, సారీ డ్రాపింగ్,లలో బెంగళూరు, హైదరాబాద్ లాంటి పెద్ద నగర బ్యూటీ పార్లర్లో అత్యంత నైపుణ్యత అనుభవం కలిగిన ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా అనంతపురం నగరంలోని కళ్యాణ్ దుర్గం బైపాస్ సర్కిల్లో మహిళల కోసం ప్రత్యేకంగా శ్యామ్ బ్యూటీ పార్లర్ పెట్టడం జరిగింది. అలాగే ఈ బ్యూటీ పార్లర్ నందు శిక్షణ పొందడానికి ఆసక్తిగల మహిళలకు మరియు మహిళ యూత్ కు ప్రత్యేక ట్రైనింగ్ కూడా ఇవ్వబడును. మరిన్ని వివరాలకు ఈ 7799175041 నంబర్ ను సంప్రదించగలరు

## సాగర్ సిమెంట్స్ ఆధ్వర్యంలో ప్రతిభావంతులకు సత్కారం

యాడికి, అక్టోబర్ 26(అనంత ప్రభ)
యాడికి మండలం గుడిపాడు ప్రాంతంలో ఉన్న సాగర్ సిమెంట్స్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నాడు విద్యా ప్రోత్సాహక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 10 ప్రభుత్వ పా-ఠశాలలలో గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులను సత్కరించారు. ప్రతి పాఠశాల నుండి మొదటి ర్యాంకర్‌కు 20 వేలు, రెండవ ర్యాంకర్‌కు 15 వేలు, మూడవ ర్యాంకర్‌కు 10 వేలు చొప్పున నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ వ్యవస్థాపకులు శ్రీ సమ్మిడి వీరారెడ్డి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నిర్వహించడం సంస్థ ప్రత్యేకతగా నిలిచింది.
ఈ సందర్భంగా సంస్థ హెచ్ఆర్ డీజీఎం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీ సమ్మిడి వీరారెడ్డి పెద్దగా చదువుకోకపోయినా, తమ సంతానాన్ని ఉన్నత చదువులు చదివించి వ్యాపారవేత్తలుగా ఎదిగేలా చేశారు. విద్యపై ఆయన చూపిన ప్రేమను గుర్తుచేసుకుంటూ సంస్థ తరఫున ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నాము అన్నారు.
అలాగే సంస్థ వి పి ఈపి రంగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమకు నిర్దిష్ట లక్ష్యాలు ఏర్పరచుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని, ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషకరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ%-%2 ధనలక్ష్మి, మండలంలోని అన్ని జడ్పీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
అదేవిధంగా సంస్థ తరఫున ఎంఈఓ కార్యాలయానికి ఒక కంప్యూటర్‌ను అందజేశారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న అందరికీ విందు ఏర్పాటు చేశారు.

## బాలకృష్ణ పై ఉద్దేశించిన, అనుచిత వ్యాఖ్యలపై జగన్మోహన్ రెడ్డికి మడకశిర ఎమ్మెల్యే,ఎమ్మెస్ రాజు ఫైర్

మడకశిర, అక్టోబర్ 26 (అనంత ప్రభ)
నందమూరి నటసింహం, పద్మభూషణ్, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పై ప్రతిపక్ష పార్టీ శాసనసభ్యుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు తీవ్రంగా ఖండించారు. బాలకృష్ణను ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలపై తక్షణమే జగన్మోహన్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మ-రోసారి బాలకృష్ణపై అవాకులు, చెవాకులు పేలితే అభిమానులెవ్వరూ సహించే పరిస్థితి ఉండదని జగన్మోహన్ రెడ్డిని హెచ్చరించారు. అనంతపురంలోని తన నివాసంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ....వైఎస్ జగన్మోహన్ రెడ్డి నందమూరి బాలకృష్ణ అసెంబ్లీలో మద్యం సేవించి మాట్లాడారంటూ చేసిన వ్యాఖ్యలు దుర్మార్గం అన్నారు. సమాజంలో గౌరవ మర్యాదలు కలిగిన వారిపై ఉద్దేశపూర్వకంగా బురదజల్లడం జగన్మోహన్ రెడ్డికి, వైసీపీ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. మంచితనానికి బాలకృష్ణ మారుపేరు అని, తన పని తాను చేసుకుపోయే మనస్తత్వం ఉన్న వారు బాలకృష్ణ అని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డిలా తండ్రి పదవిని, పార్టీని అడ్డుపెట్టుకుని అవినీతి, అక్రమాలు, దుర్మార్గలకు పాల్పడే మనస్తత్వం బాలకృష్ణకు లేవని వివరించారు. బాలకృష్ణ గురించి మాట్లాడేముందు ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు

## అనంతకు 'సంతకాల సేకరణ' ప్రతుల అందజేత

అనంతపురం, అక్టోబర్ 26 (అనంత ప్రభ)
కూటమి కుట్రల్లో భాగంగా రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లను ప్రైవేటీకరణ చేసే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైయస్సార్ సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమంకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో విశేష స్పందన వస్తోంది. అందులో భాగంగా అనంతపురం నగరంలో వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ సీపీ నాయకులు సంతకాల సేకరణ కార్యక్రమం ముమ్మరంగా చేస్తున్నారు. తొలి విడతగా 21వ డివిజన్ కార్పొరేటర్ సాకే చంద్రలేఖ, స్థానిక నాయకులతో కలిసి సంతకాల ప్రతులను వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి గారికి సమర్పించారు

## బంగారు పతకం సాధించిన ఎం. సామ్య

ఉరవకొండ, అక్టోబర్ 26 (అనంత ప్రభ)
అనంతపురంలో జరిగిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీలలో ఉరవకొండ లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినీలు పోటీలు నందు పాల్గొని తమ సత్తా చాటి 5 మంది విద్యార్థినీలు గోల్డ్ మెడల్,5 మంది విద్యార్థినీలు సిల్వర్ మెడల్,3 మంది విద్యార్థినీలు బ్రాంజ్ మెడల్స్ సాధించి బహుమతులను గెలుచుకున్నారు.మెడల్స్ సాధించిన విద్యార్థినీలును,పిఈటి మీనా ను ప్రిన్సిపాల్ జ్ఞాన ప్రసూన,వైస్ ప్రిన్సిపాల్ సుమలత ,లైబ్రేరియన్ కుళ్ళాయమ్మ,ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు

## వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టకు రావాలని మంత్రి,ఎమ్మెల్యే లకు ఆహ్వాన పత్రిక అందజేత.

ఉరవకొండ, అక్టోబర్ 26 (అనంత ప్రభ)
ఉరవకొండ మండలం ఆమిద్యాల గ్రామంలో నవంబర్ ఒకటో తేదీ వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రావాలని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువశ్రీనివాసులకు గ్రామస్తులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆహ్వాన పత్రిక పంపిణీ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈ ఫోటోలో ఉన్న వ్యక్తి కనబడుటలేదు

కూడేరు, అక్టోబర్ 26 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని కొర్రకోడు గ్రామానికి చెందిన నడప ఆంజనేయులు కు ఆరోగ్యం సరిగా లేక బాధపడుతూ ఉండేవాడని అయితే శనివారం మధ్యాహ్నం ఒంటిగంటకు ఇంటి నుండి బయలుదేరి వెళ్లిపోయారని గత రెండు రోజులుగా కనిపించడం లేదని ఎవరికి అయిన కనపడుతే ఈ క్రింది నంబర్లుకు కాల్ చెయ్యాలని 7702750397 ,95021 52798 ఆంజనేయులు బందువులు తెలియజేశారు

## కార్తీకమాసం సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు

ఆత్మకూరు, అక్టోబర్ 26 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల పరిధిలోని పంపన-ూరు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి వారికి కార్తీకమాసం మెదటి ఆదివారం సంధ-ర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఉదయం నుండి అర్చనలు, పాలాభిషేకం పంచామృత అభిషేకం, బంగారు కవచసేవ అలంకరణ, పల్లకి సేవ ఆకుపూజ ,అర్చన మహానైవేద్యం , మఽ-ాంగళహారతి , మరియు కుజదోష కాలసర్పదోష సర్పదోష నివారణ కొరకు "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హోమము" నిర్వహించడమైనది భక్తులు అధికంగా స్వామివారి అభిషేకం మరియు హోమము నందు పాల్గొన్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి బి బాబు తెలియజేశారు.

## 28న డీఈఓ పోస్టుల భర్తీకి పరీక్ష

అనంతపురం, అక్టోబర్ 26 (అనంత ప్రభ)
డేటా ఎంట్రీ ఆపరేటర్ (డీఈఓ) పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నెల 28న ఉదయం 9 గంటలకు జేఎన్‌టీయూలోని సెంట్రల్ కంప్యూటర్ సెంటర్‌లో అభ్యర్థులకు పరీక్ష నిర్వహించనున్నట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ భ్రమరాంబదేవి తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో డీఈఓ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు పేర్కొన్నారు. అర్హత గల అభ్యర్థుల జాబితాను అనంతపురం వెబ్‌సైట్‌లో ఉంచామని, అర్హత సాధించిన వారు పరీక్షలకు హాజరుకావాలని సూచించారు.